
# ఏంటి బావా మరీనూ!

## కొత్తపల్లి ఉదయబాబు




**"అక్కా!** బావగారి ఫ్రెండ్స్ నేను కంటికి కనిపిస్తే చాలు ఏదో ఒకటి తెమ్మనో ఇమ్మనో అవసరం లేకపోయినా అడుగుతున్నారే!" అక్క అఖిలతో ఫిర్యాదు చేసింది అవంతి.

"అయితే అటువైపు వెళ్ళకు!" తపీమని సమస్యకు పరిష్కారమిచ్చింది అఖిల.

కొంగు ముడులు విడదీయకుండా అప్పుడే అన్ని సాంప్రదాయక పూజలు పూర్తి చేసుకున్న ఆ నవదంపతులు ఆ గదిలో దూరదూరంగా ఒకే మంచంపై నడుములు వాల్చారు.

అంబరీష్‌కి బాగా అలసటగా ఉండి కనులు మూతలు పడిపోతున్నాయి. తెల్లవారు ఝాము ముహూర్తమేమో, అందునా పెళ్ళి చేయించే పురోహితుడు పరమ శ్రోత్రియుడు, పండితుడు కావడంతో రాత్రి ఒంటి గంటకే పీటలమీద కూర్చోబెట్టేశాడు. దాంతో ఉదయం పది గంటలవరకూ అలానే ఆ సరదాలు, ఈ ముచ్చట్లూ అంటూ అన్ని కార్యక్రమాలూ పూర్తయి నడుము వాల్చి విశ్రాంతి తీసుకుందామనుకుంటున్న సమయంలో అవంతి సమస్య - అఖిల పరిష్కారం అతనిని ఒక్క క్షణం ఆలోచింపచేశాయి.

ఆడదానికి కావలసింది ఓర్పు, సహనం. అవిలేని వారికి మాటకారితనం ఉంటే చాలు

తక్కున అవతల వారి దూకుడుకు కళ్ళెం పడుతుంది. కిటికీలోంచి బయట హాలులో జరుగుతున్న వడ్డన అంతా కనిపిస్తోంది.

అక్క గారి మాటతో తల వంచుకుని వెళ్ళబోతున్న అవంతిని అంబరీష్ ఫ్రెండ్స్ మళ్ళీ పిలిచారు.

"మిస్! మిమ్మల్నే!"

"అమ్మో దొరికిపోయాన్రా భగవంతుడా" అనుకుంటూ అవంతి ధైర్యం తెచ్చుకుని " ఏం కావాలి సార్!" అంది వెక్కిరింతగా.

"మా వాడికి బూరెలన్నా, బూరెల్లాంటి బుగ్గలన్నా బలే యిష్టమండీ! రెండు వడ్డిస్తారా! " ప్రకాష్ అడుగుతున్నాడు.

సరిగా వినబడనట్టుంది! అవంతి మళ్ళీ అడిగింది.

"ఏమిటి?"

"బూరెలండీ! బూరెలు కావాలి!"

అవంతి బూరెలు పట్టుకొచ్చింది.

అప్పుడు మొదలెట్టారు అసలైన అల్లరి వారందరూ!

" ఏమండీ మావాడికి రెండేయండి! వాడికి బూరెలంటే చాలా ఇష్టమండీ!" ప్రకాష్ మహేష్‌ని చూపిస్తూ.

మహేష్‌కి రెండు బూరెలు వేసింది.

"వాడికి నాలుగు వేయండి" అన్నాడు మహేష్, వంశీని చూపిస్తూ.

" అరె వద్దండీ! వాడలాగే చెబుతాడు! వంశీ అడ్డుగా చేతులు పెడుతూ అన్నాడు.

"మీరు వేస్తారా వెయ్యరా?" మహేష్ సీరియస్‌గా అడిగాడు.

అవంతి గబగబా వంశీ చేతుల మధ్య ఖాళీలోంచి నాలుగువేసింది.

"వేసేయండి అన్నీ! మీకెవరంటే యిష్టమైతే వాళ్ళకి వేసేయండి. మేము ఎండిపోయిన చేతులు నాక్కుంటూ కూర్చుంటాం! " ప్రకాష్ వెక్కిరింతగా అన్నాడు.

అవంతి నిస్సహాయంగా నిలబడిపోయింది.

ఆమె కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి.

అక్క మాట వినకుండా వచ్చినందుకు బాగా అయింది తనకు. అసలు యిలాంటి వాళ్ళను పిల్చినందుకు బావగార్ని తన్నాలి! చెప్తాను బావా నీ పని! అనుకుని బూరెల బకెట్టు అంతా ప్రకాష్ ఆకులో కుమ్మరించి అక్కడ నుండి విసురుగా వెళ్ళిపోయింది అవంతి!

**నూర్**



కృత్రిమ అవరోధాలు
తొలగించావు
సహజ ప్రేమ వారధి
నిర్మించావు
నూర్, నీకు
నూరు ముద్దులు చాలవు!

**- తాజీ ప్రసాద్**

* * *

"అక్కా! బావగారికి తలస్నానం చేయించాలట. చేశాక నిన్ను తీసుకుని మన ఇలవేల్పు అయిన సంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్ళి రావాలట. వస్తూ కొండమీద రాట్నాలమ్మ తల్లి దర్శనం చేసుకుని ఆమెను ముట్టుకు రావాలట. అలా అయితే నీ కడుపు పండుతుందట. లే లే... బావగార్ని స్నానానికి రమ్మను! చేయిస్తాను." అవంతి పెద్ద ఆరిందలా వచ్చి అఖిలతో చెప్పింది.

"స్నానమేగా ఆయన చేసేస్తారు లేవే!" తేలికగా అనేసింది అఖిల.


"నీ బొంద! ఈ స్నానంతో బావగారు ఎలాంటి వారో తెలుస్తారట! మామూలు స్నానం అనుకుంటున్నావేమిటి? పదకొండు బకెట్ల జల్లెడ స్నానం!"


"జల్లెడ స్నానమా! అదేమిటే?"

"పట్నంలో పెరిగిన పిల్లవు కాలిగోటి దగ్గరనుంచి కంటిపాప వరకు మాచింగ్ అయితే నేర్చుకున్నావు గాని నువ్వసలు మగాళ్ళను స్టడీ చేయలేదక్కా! మరి నేను నాకు జ్ఞానం వచ్చినప్పటి నుంచీ అమ్మమ్మ దగ్గర పల్లెటూర్లో పెరిగాను కాబట్టి మడీ, దడీ, ఆచారం, సాంప్రదాయం, పూజ, పునస్కారం, నోములనీ, వ్రతాలనీ యివన్నీ వంటబట్టాయి. మన కరణం గారి భార్య వెంకటేశ్వరమ్మగారు, పోస్ట్ మాస్టారి భార్య వసుంధరమ్మగారు అందరూ అక్కడ వెయిట్ చేస్తున్నారు. పనిగట్టుకుని నా స్నేహితురాళ్ళను పదిమందిని కూడా తీసుకొచ్చాను. బావగార్ని తీసుకుని గబగబా రా!" అవంతి కంగారుగా వెళ్ళిపోయింది.

అంబరీష్ అఖిలతో కలిసి స్నానాల గదికి వస్తూనే విస్తుపోయాడు. అక్కడ సుమారు పదిహేను మంది వివిధ సామానులతో రెడీగా ఉన్నారు.

విశాలమైన పెరడులో కుడిప్రక్క నిలబడి స్వాగతం చెబుతున్నట్టుగా అరటి,జామ, సపోటా, మామిడి చెట్లు ఉన్నాయి. వాటికి అవతల విశాలమైన బావి, బావి చుట్టూ విశాలమైన పళ్ళెం, వాడిన నీరు బయటకు పోయేందుకు ఏర్పాటు





ఉన్నాయి. ఎడమ ప్రక్క విశాలంగా తాటాకులతో కట్టిన బెడ్ రూమంత బాత్‌రూం ఓపెన్‌గా ఉంది.

"ఇదేమిటే అఖిలా? స్నానానికి కూడా సినిమా షూటింగ్ లెవెల్లో ఏర్పాట్లా?" అఖిల బదులు అవంతి సమాధానం యిచ్చింది.

"ఏంటి బావా మరీను. అంత సిగ్గయితే ఎలా? ఈ స్నానం అలాంటిలాంటిది కాదు. నువ్వొక్కడివీ బేబీ బాత్ చేయడానికి యిది మీ పట్నం కాదు. యిక్కడ మా పద్ధతిలోనే జరగాలి." అంటూ చనువుగా చేయి పట్టి లోపలకు తీసుకుపోయింది. అఖిల కూడా లోపలకు రాబోతుంటే "అబ్బా! అక్కా! మీ ఆయనన్నేమీ కొరుక్కు తినంలేవే! మీ ఆయన శీలానికి నేను కాపలా ఉంటాగా! అయినా అసలు 'శీలపరీక్ష' కే గదా ఈ ఏర్పాటంతా!" అని ఆపేసి నూనె గిన్నె పట్టుకున్న ఆమెతో అంది.

"పెద్దమ్మగారూ! రండి!" అంటూ బావగార్ని స్నానాల గదిలో విశాలమైన స్టూలు మీద కూర్చోబెట్టింది. "కళ్ళు మూసుకోండి బావగారూ! లేకపోతే 'మావన్నీ' మీ కంట్లో పడతాయి!" ద్వంద్వార్థంగా అంది అవంతి. ఆ పెద్దావిడ హిప్నటైజ్ చేసే మంత్రకత్తెలా అతని ముందు నిలబడి ఘుమఘుమలాడుతున్న నూనెను అదేదో మంత్రం చదువుతూ మాడుమీద మూడు సార్లు అద్ది తల మర్దనా చేసింది.

"నీ తల్లి లాంటి దాన్ని ఏమనుకోకు నాయనా!" అని ఒళ్ళంతా నూనె పూసి నిష్క్రమించింది. తరువాత పెద్ద ముత్తయిదువ సున్నిపిండి, పాలమీగడ, కొద్దిగా పసుపు కలగలిపిన మిశ్రమాన్ని అతని శరీరం నిండా పూసింది. అలా పరస్త్రీల మధ్య పుట్టి బుద్దెరిగి స్నానం చేయకపోవడంతో సిగ్గుతో ముడుచుకుపోసాగాడు అంబరీష్. పైగా అతనికి కితకితలు చాలా ఎక్కువ.

అప్పుడు దిగారు అవంతి స్నేహితురాళ్ళు రంగంలోకి! ఒకరు వీపు, ఒకరు చాతీ, ఇద్దరు చెరొక చెయ్యి, మరో ఇద్దరు చెరో కాలు పట్టుకుని ఒళ్ళంతా ఎర్రగా కందిపోయేలా నలిచి నలిచి పెట్టారు. అందులో అతనికి ఒళ్ళంతా రోమాలేనేమో రోమాలు వూడొచ్చేటంతగా నలిచారు.

"ఏం బావగారూ! ఎలా ఉంది! నేనిక్కడే ఉన్నాను కంగారు పడకండి!" అంటూ నవ్విస్తూ అల్లరి చేస్తూ అవంతి ఆ కార్యక్రమం పూర్తి చేసింది.

కుంకుడుకాయ రసంతో పరిశుభ్రంగా తలంటారు. ఇప్పుడతను నీళ్ళలో సర్ఫ్ బాగావేసి గిలకొట్టిన నీళ్ళ బకెట్‌లా నురగలతో నిండి ఉన్నాడు.

"ఏమే! ఆ జల్లెడ యిలా అందుకోండే!" అవంతి ఓ స్నేహితురాలితో అంది.

"ఊరంతా తిరిగి తిరిగి తెచ్చాను. జాగ్రత్తమ్మా! కనీసం స్నానం అయ్యే వరకైనా పనిచేసేలా చూడండి." అంటూ అవంతికి అందించింది ఆ అమ్మాయి.

అవంతి అంబరీష్ వెనుక బల్లమీద అతని తలపై జల్లెడ పట్టుకుని నిలబడింది.

మరొక అమ్మాయి సుగంధ పరిమళాలు వెదజల్లుతూ గులాబీరేకులు తేలియాడుతున్న ఒక్కొక్క బిందె నీళ్ళు అందిస్తుంటే మరొక అమ్మాయి అవంతి ప్రక్కన నిలబడి జల్లెడలో పోయసాగింది. అది పాతకాలం ధాన్యం జల్లించుకునే జల్లెడ. దానికి రెండు మూడు కట్లు వూడిపోయి తుమ్మితే వూడిపోయే ముక్కులా వుంది.

మొత్తానికి ఒక బిందె వెనుక ఒకటి పదకొండు బిందెల చల్లటి నీళ్ళు ఆపకుండా అంబరీష్‌ని కనీసం సరియైన ఊపిరి కూడా

## నా కల ఫలిస్తోంది!

కరీనాకపూర్ తన కల త్వరలో ఫలించబోతోందని తెగ సంబరపడిపోతోంది. వేశ్య పాత్రలు ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్స్ ముచ్చటపడి మరీ పోషిస్తున్నారు. అలాంటిదే ఇప్పుడు కరీనా కూడా చెయ్యబోతోంది. ఇది చాలా ఛాలెంజింగ్ రోల్ నాకిప్పుడు, అన్నీ ఇలాంటివి వస్తున్నాయి. త్వరలో సంజయ్‌లీలా భన్సాలీ సినిమా 'బాజీరో మస్తానీ'లో చేస్తున్నాను. ఇలా అన్నీ మంచి రోల్స్‌తో నా కల ఫలిస్తోంది అంటోంది కరీనా కపూర్.



## చిగురించిన ప్రేమ

ఐశ్వర్యారాయ్, వివేక్ ఓబెరాయ్‌ల మధ్య ప్రేమ చిగురించిందనే విషయం నిజమేనని ఇటీవల బయటపడింది. షూటింగ్‌లో ఉన్న వివేక్ ఓబెరాయ్‌ను కల్సుకోవడానికి ఐశ్ లండన్ వెళ్ళింది. మీడియా కన్నుగప్పినా, తరువాత అసలు విషయం బయటపడింది. వీరిద్దరూ కలిసి అక్కడ షూటింగ్ లేని సమయంలో చెక్కర్లు కొడుతున్నారట! అంతేగాక షూటింగ్ సమయంలో సైతం అక్కడ ఉన్న వారిని లెక్క చెయ్యకుండా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారని బాలీవుడ్ భోగట్టా.

పీల్చుకోనివ్వకుండా స్నానం పూర్తి చేయించారు వాళ్ళు.

ఆఖరి బిందె పోస్తుండగా అనుకున్నట్టుగానే జల్లెడ అడుగున వెదురు అంతా విడిపోయి ఆ పలుచని వెదురుబద్దలన్నీ అతని శరీరం మీద తలొకటిగా వ్రేలాడసాగాయి.

అవంతి ఆమె స్నేహితురాళ్ళూ నవ్వాపుకోలేక విరగబడి నవ్వసాగారు. ఏం జరిగిందోనని బయట ఉన్న అఖిల కంగారుగా లోపలకు పరుగెత్తుకువచ్చి జారిపడబోయిన అంబరీష్‌ని బలంగా వాటేసుకుంది. అతని మీద వెదురు బద్దలు పోయేలా ఆఖరిగా స్నానం చేయిద్దామని అవంతి, ఆమె స్నేహితురాలు ఎత్తిపోస్తున్న నీళ్ళు అంబరీష్‌తో పాటు అఖిలను కూడా నిలువెల్లా తడిపేసాయి.

"చాల్లేవే నీ అల్లరి! ఆయనకు అసలే చన్నీళ్లు పడవు. ఆయనకేమైనా చేస్తే బాధపడేది నువ్వా నేనా?" చిరుకోపంగా అని తన భుజం మీదున్న తువ్వాలు అతని మీద వేసి అతని తలను తన గుండెలకు అదిమిపెట్టి గబగబా తడి తుడిచి "మీరు రండి" అంటూ అతన్ని తీసుకుపోయింది అఖిల అక్కడ నుంచి.

"ఇపుడు కాదులే. కాసేపు ఉన్నాక నేను చెప్పే విషయం వింటే నువ్వు నిజంగానే బాధ పడతావు". వెళ్తున్న అఖిల వైపు వెక్కిరిస్తున్నట్టుగా అని "లేకుంటే తన ఫ్రెండ్స్ నన్ను ఏడిపిస్తారా!" అంటూ ఫ్రెండ్స్‌తో విజయం సాధించినట్టుగా చేతులు చేతులు కొట్టసాగింది అవంతి!

* * *

అంబరీష్‌ని తయారుచేసి తను రెడీ అవబోతుంటే అఖిల దగ్గరకు వచ్చింది అవంతి!

"అక్కా! నువ్వు...బాధపడనంటే నీకొక విషయం చెప్తాను".

"ఏమిటీ? అయిదు నిముషాలైనా కాలేదు! అప్పుడే అల్లరా?"

"లేదక్కా! సీరియస్‌గా చెబుతున్నాను. నిజంగా!"

"అయితే చెప్పు!"

"బావగారు....బావగారు పతివ్రతుడు కాదక్కా!"

అఖిల అవాక్కయింది ఒక్కక్షణం. తరువాత పకపకా నవ్వింది.

### పాయసం పద్యాలు

## నరుడా! నా మాట విను!!

ఏరీ రాజులు పట్టుకపోయిరే రాశీ
భూత సమస్త సంపదలు, రమణి, చీనీ
చీనాంబరములు, భవంతులు పోనీ
వెంట వచ్చెనేమి? రాదంతు దకు ఒక్క కారీ!

భవంతుల నివాసము, రాజభోగములు
భోజనములు, షడ్రుచీ విలపితములు
వాహనములద్భుతములు, విహారము
విహాయసము మరితు దికే భోగమ్ము?!

మనిషి అరిషడ్వర్గయుతము స్వార్థం
పంకిలము జీవనము జీదనము వ్యర్థం
వికృత ప్రక్రియ రాజ్యాంతం దుర్భర
రౌరవ నరకం ధృవం వినలేదా పార్థా!?

దోపిడీ హత్య మానభంగముల దొమ్మి
కోర్టు వాజ్యములు, ఫ్యాక్షనిజాలు ఎన్ని
రాక్షస కృత్యములచే సాధించినదేమి?
అసుఖం, నమోక్షం, నరకం, కాక మరేమి?

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

"నీ బొంద మగవాడు పతివ్రతుడేమిటే?" బలవంతంగా నవ్వు ఆపుకుంటూ అంది.

"ఆడదాన్ని పతివ్రత అంటే మరి మగవాడిని పతివ్రతుడనేగా అంటారు! బావగారు చేసిన పన్నీ పాపపు పనులే!"

"అంటే?"

"అంటే ఆయన కారెక్టర్ అస్సలు మంచిది కాదు. ఎందుకంటే ధాన్యం జల్లెడ ఆయన తలమీద పెట్టి అందులోనుంచి నీళ్ళు పోస్తే మొత్తం అన్నీ కారిపోవడమేకాదు ధాన్యం జల్లెడ అడుగుభాగమే వూడిపోయింది. ఆయన ఎంత అపతివ్రతుడు కాకపోతే అలా జరుగుతుంది చెప్పు!"

"జల్లెడ లోంచి నీళ్ళు పోస్తే కారిపోక వుంటాయా? అదేదో పాతకాలపు జల్లెడ అయివుంటుంది! అందుకే అడుగు వూడిపోయింది!"

"అబ్బా! నిజమైన పతివ్రతుడైతే జల్లెడలోంచి ఒక్క చుక్కనీరు కూడా కారవు అక్కా! యిది నిజం! నువు యిలా అంటావనే నేను సాక్ష్యంతో సహా వచ్చాను."


"ఏమిటా సాక్ష్యం!"

"పూర్తిగా వినకుండా నన్ను తిట్టకూడదు మరి!"

"తిట్టనులే! చెప్పు!"

"మనకు, మన సాంప్రదాయాలు కట్టుబాట్లు పెద్దలనుంచి సంక్రమించినవే కదా! రామాయణం, మహాభారతం, భాగవతం వీటన్నిటినీ ప్రతి తెలుగు తల్లి తన బిడ్డకు అంతో ఇంతో నూరిపోస్తుంది కదా! అలాగే భర్త శీలవంతుడా కాదా అని తెలుసుకోవడానికి నేను ఓ పుస్తకం చదివాను. ఆ కథలో ప్రకారమే బావగారికి స్నానం చేయించాను. యింతకీ కథ ఏమిటంటే -

నారదుడికి ఈ లోకంలో మహా పతివ్రత





ఎవరు? అనే సందేహం వచ్చిందట. మహావిష్ణువును అడిగితే ఆయన ఒక మునీశ్వరుని భార్యను భూలోకంలో చూపించాడట. ఆవిడే మహా పతివ్రత అని ఎలా స్వామీ నాకు తెలిసేది అన్నాడట నారదుడు. అందుకాయన ఆమె నెత్తిన ఒక ధాన్యపు జల్లెడ పెట్టి అందులో నీరు పోసి చూడు. ఏ రంధ్రం లోంచీ నీరు కారకుండా ఉండే ఆమె మహా పతివ్రత. అన్నాడట! నారదుడు భూలోకం వచ్చి ఆ మునీశ్వరుని భార్య అనుమతి తీసుకుని ఆమె తలపై జల్లెడ ఉంచి నీరు పోశాడట. ఒకే ఒక రంధ్రంలోంచి నీరు కారిందట. నారదుడామెను అందుకు కారణమేమిటమ్మా అని అడిగాడట! అందుకామె యిలా సమాధానం చెప్పిందట.

"స్వామీ! నాకు తెలిసి ఒకే ఒక తప్పిదం చేశాను. అదీ తెలియక చేసిందే! తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే కదా! అది చిక్కటి శీతాకాలం. నా భర్త స్నానానికి నదీతీరం వెళ్ళారు. నేను కుక్కి మంచంలో కూర్చుని నా బిడ్డకు పాలు తాపుతూ క్రింద కుంపటి సెగ ఒక చేత్తో బిడ్డ శరీరానికి అద్దుతున్నాను. అంతలో నా భర్త

## అతనే నా సర్వస్వం

లారాదత్తాకు ప్రియుడు కెల్లీదోర్జీనే సర్వస్వమట. అతని వల్ల నా జీవితం ఎంతో ఆనందంగా సాగిపోతోంది. మరెవరితోనూ నాకు లేనిపోని ఎఫైర్స్ అంటగట్టి అల్లరి చెయ్యవద్దని మీడియాను లారా కోరుతోంది. భవిష్యత్తులో అతన్ని నేను వివాహం చేసుకోనున్నానని మనసులోని మాటను బయటపెట్టింది. మా ఇద్దరి మధ్యా ఉన్నది మామూలు ప్రేమ కాదు, ఘాటైన ప్రేమ అని చెబుతోంది.

తలుపు తెరుచుకుని హఠాత్తుగా లోపలకు వచ్చేశారు. ధర్మశాస్త్రం ప్రకారం భర్త అనుమతి ఇవ్వకుండా భార్య అతని ముందు కూర్చోకూడదు. ఆ సూక్ష్మధర్మం తెలిసిన నేను లేద్దామని ప్రయత్నించాను. లేస్తే బిడ్డ కుంపట్లో పడుతుంది. లేవకపోతే భర్త ఎదురుగా అపరాధం చేసిన దానినవుతాను. అయినా లేవలేకపోయి అశక్తురాలిగా ఉండిపోయాను. నాకు తెలిసి చేసిన పాపం అదే!" అందట.

"మరి బావగారి నెత్తిన జల్లెడ అడుగు కూడా వూడిపోయిందే! దీనిని బట్టి బావగారెంత పాపాత్ముడో, పతివ్రతుడి లక్షణాలు లేని వాడో అర్థమౌతోంది!". అవంతి మాటలు పూర్తి కాకుండానే అఖిల గయ్‌మని లేచింది.

"ఓసినీ అసాధ్యం కూలా! ఎక్కడో ఏదో పురాణకథ చదివి దాన్ని ఈవేళ మీ బావమీద ప్రయోగిస్తావా! నీ కసలు బుద్ధుందా! అందుకే అమ్మతో సవాలక్ష సార్లు చెప్పాను! నిన్నీ పల్లెటూర్లో అమ్మమ్మ దగ్గరే చిన్నప్పటినుంచీ వుంచితే తనలాగే అమ్మమ్మ తయారుచేస్తుందీ అంటే అమ్మ విందా చూడు! ఆనాటి పరిస్థితులు, పద్ధతులకు అనుగుణంగా వాళ్ళు బ్రతికారు కాబట్టే మహా పతివ్రతలుగా చరిత్రలో మిగిలారు.

కాలానుగుణంగా మనషి మారాలే! అప్పటి పరిస్థితులు యిప్పుడు ఉన్నాయా! అయినా నాకు తెలీక అడుగుతాను. నువ్వీ లంగా,ఓణీ ఎందుకు వేసుకుంటున్నావే! యీనాటి పద్ధతులబట్టే కదా! పోనీ ఆ మునికన్యలా డ్రస్ వేసుకుని ఒకరోజు వూళ్ళో తిరిగిచూడు! ఏమంటారో! అందుకని పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని అందంగా ఆరోగ్యంగా ఆలోచించడం నేర్చుకో! అయినా మీరు పదిమందీ ఆయన చుట్టూచేరి ఆయన్ను ముట్టుకుని స్నానం చేయించారు కదా! దాంతోనే ఆయన పాతివ్రత్యం గంగలో కలిసిపోయింది. పోనీ మగాడికేంటిలే అనుకుందాం! మీ బావగార్ని ముట్టుకున్న నువ్వు, నీ ఫ్రెండ్స్ పతివ్రతలా! సీత చింతకాయ పచ్చడి ఆలోచనలు మాని నాతో పట్నం రా! నీకు కౌన్సిలింగ్ ఇప్పించి పూర్తిగా మార్చకపోతే రేపొద్దున ఆ నచ్చేవాడి బ్రతుకు యమగండమే! పాపం ఆయన ఎలావున్నారో ఏమిటో?" అంటూ అంబరీష్ ఉన్న గదివైపు పరుగెత్తింది అఖిల.

అవంతి ఆలోచనలో పడింది.

* * *

ఆ రాత్రి అంబరీష్‌కి బాగా జలుబుచేసి లైట్‌గా జ్వరం వచ్చింది.

ఆ సాయంత్రం వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్ళడం, పైగా చల్లటి గాలిలో తిరగడంవల్ల కాబోలు.

ఆ రాత్రంతా అంబరీష్ ప్రక్కన తాను అమృతాంజనం రాస్తూ- కరెంటు పోతే విసురుతూ, డోసేజ్ ప్రకారం టాబ్లెట్స్ వేస్తూ గంట గంటకూ ఏదో ఒక లిక్విడ్ డైట్ తాపుతూ రాత్రి తెల్లవార్లూ కంటికి రెప్పలా చూసుకుంది అఖిల.

ఉదయం రిలాక్స్‌డ్‌గా అనిపించింది అంబరీష్‌కు- లేటుగా లేచినా!

అఖిల అవంతితో మాట్లాడలేదు ఉదయం లేచిన దగ్గరనుంచీ!

స్నానం అయ్యాక అఖిల అంబరీష్ గదిలోకి వచ్చింది - ఇడ్లీ, కారప్పొడి, నెయ్యి, మంచినీళ్ళతో!

"జ్వరంగా ఉంది కదోయ్! తినగలవా?" అడిగాడు అంబరీష్.

మంచంమీద దిండు నానుకుని కూర్చున్న అతని ప్రక్కనే కూర్చుంటూ.

'నేను తినిపిస్తాగా! మీకేం కాదు. కాన్షిస్‌ను నేను. జ్వరమా!పాడా! నేనుండగా దేన్నయినా మీ దరిదాపులకు కూడా రానివ్వను!" అంటూ ఇడ్లీముక్క చిదిపి కారప్పొడిలో అద్ది అతని నోటికి అందించింది.

అపురూపంగా దానిని నమిలి తింటూ అఖిల రెండవ చేతిని తన చెంపకు ఆనించుకుని తన్మయత్వంతో కనులు మూసుకున్నాడు



## ఒంటరిగా...!

సహజంగా బాలీవుడ్ హీరోయిన్స్‌కు బాయ్‌ఫ్రెండ్స్ ఉంటారు. కానీ ప్రస్తుతం కిమ్‌శర్మ మాత్రం ఒంటరిగానే ఉంటోంది. ఈ సెక్సీ భామ తనకు నచ్చిన వ్యక్తి ఇంతవరకూ దొరకలేదని చెబుతోంది. ఇంత అందంగా ఉన్న నీకు మంచి మగాడు దొరక్కపోవడం ఏమిటి అని అడిగితే, 'నిజమే నాకు అదే అర్థం కావడం లేదు. సక్సెస్ ఉంటేనే బాయ్‌ఫ్రెండ్స్ కూడా ఉంటారు. అది లేకపోతే ఎవరూ దగ్గరికి కూడా రారు. అంతా డబ్బు మహిమ అంటూ' వాపోయింది.

అంబరీష్.

ఆ వెచ్చని స్పర్శకు ఒక్కక్షణం పరవశురాలైన అఖిల తమాయించుకుని "ముందు ఈ టిఫిన్ తినేయండి! ఆ తరువాత మనల్ని డిస్టర్బ్ చేసేవారు ఎవరూ ఉండరు!"

ఆమె వైపు అనురాగంతో చూస్తూ అతను తింటుంటే అతని సన్నిధే తన పెన్నిధి అన్నంత హృద్యంగా ఆమె అతనికి తినిపించి మంచినీరు అందించింది.

"ఆ మూర్ఖురాలు చేసిన పనికి మరేమీ అనుకోకండి! అవంతికి ఉక్రోషం ఎక్కువ. తను ఎవరినైనా టీజ్ చేస్తుంది! తనను ఎవరైనా టీజ్ చేస్తే భరించలేదు. నాకు తెలిసి మీ ఫ్రెండ్స్ ఏడిపించినప్పటి నుంచీ దానికి మహా ఉక్రోషంగా ఉంది! అందుకే దానిని ఉదయం లేచాక పలకరించలేదు!"

"అదేంటి అఖిలా! తప్పుకదూ! తనంటే పల్లెటూరి పిల్ల. యు ఆర్ వెల్ ఎడ్యుకేటెడ్ ఉమన్! ఇలాంటి సమయంలో పరిస్థితిని చక్కదిద్దాల్సిన నువ్వే అలా చేయడం బాగుండలేదు."

"అది మీకు చేయంచిన స్నానం బాగుండి ఉంటుంది. అందుకే నా మాటలు మీకు కష్టంగా ఉన్నట్టున్నాయ్! అది సరేగాని మీకు ఇబ్బంది అనిపించలేదా? నేనైతే దడదడలాడిపోయాను తెలుసా?" అంది నవ్వుతూ అఖిల.

"చాలా హాపీగా అనిపించిందోయ్! నా జీవితంలో అలాంటి స్నానం ఎప్పుడూ చెయ్యలేదు. అబ్బా! ఆ సీన్ తలచుకుంటుంటేనే మనసు దూది పింజలా తేలిపోతోందనుకో! వాళ్ళు పల్లెటూరి ఆడపిల్లలా! కంచులు! వేళ్ళమధ్య కండరాలు ఇరికించి పైనుంచి క్రిందకు మర్దిస్తుంటే వావ్! అనిపించిందనుకో! అన్నట్లు నేనే స్నానం చేసేది కదా అని మామూలుగా టవల్ కట్టుకుని వచ్చేశాను"

"అంటే... మిమ్మల్ని... మొత్తం... వాళ్ళు చూసేసే ఉంటారంటారా! ఛీపాడు! వాళ్ళు చివరివరకు స్నానం చేయించారంటే మీరు ఒబ్బిడిగానే కూర్చున్నారన్నమాట!"

"నిజంగా చూశారనుకో! ఏం చేద్దువు?"

"చూడడం వేరు! 'అనుభవం' కాలేదుగా".

"అనుభవం అంటే?"

"మీ జ్వరం పుణ్యమాని ఫస్ట్‌నైట్ రేపటికి వాయిదా పడిందిగా! అప్పుడు తెలుస్తుంది 'అనుభవం' అంటే ఏమిటో!"

"ఇప్పుడే ఆగలేకపోతుంటే!" అతను ఆమె గుండెలపై తలవాల్చి నడుంచుట్టూ చెయివేసి దగ్గరగా హత్తుకున్నాడు.

సరిగ్గా అప్పుడు వినిపించాయి వెక్కిళ్ళు!

ఉలిక్కిపడి దూరం జరిగారు ఇద్దరూ!

అవంతి ఎప్పటినుంచి ఏడుస్తోందో కళ్ళు వాచిపోయి ఎర్రగా మంకెన పూల్లా ఉన్నాయి!

మంచం పట్టె దగ్గరగా వచ్చి అంది.

"బావా నన్ను క్షమించవా! అక్క ఉదయం నుంచీ నాతో మాట్లాడలేదు". అంది మరింత వెక్కుతూ.

"అవంతీ! నీవు సరదాకు చేసినా ఎందుకు చేసినా మా యిద్దరినీ ఒకరినొకరం బాగా అర్థం చేసుకునేలా చేశావు. నిజంగా నీ మీద మీ అక్కకు కోపం లేదు". అఖిల అవంతి కళ్ళు తుడిచి బుగ్గ చిదిమింది.

"మీ బావకు మళ్ళీ స్నానం చేయిస్తావా?" అఖిల మాటలకు అంబరీష్ "నేను రెడీ" అన్నాడు! "ఏంటి బావా మరీను!" అంటూ అక్కడ నుంచి పారిపోయింది అవంతి. *


ఆటవిడుపు
పిల్లల సచిత్ర మాస పత్రిక
ఆగస్టు 2003
సంచిక

మార్కెట్‌లో ఉన్నది
చదవండి! చదివించండి!!